31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు : 8

## సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసా

◆రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 :** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ వారికీ భరోసా కల్పిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఐవోసి హాలులో జిల్లా సంక్షేమశాఖ ముద్రించిన వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్లని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లోంచి 15శాతం వరకు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలోని వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేశామన్నారు. వయోవృద్ధులకు సేవలంది స్తున్న సీనియర్ సిటిజెన్స్ 2లో

## పేదల ఆత్మగౌరానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

◆రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు

◆ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు జమ

◆200కోట్లతో యంగ్ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం

◆మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



చురకలు ప్రతినిధి కమాన్పూర్,(మంథని)నవంబర్ 13 : పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల 2లో

## ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

◆ఆధునిక శుద్ధి యంత్రాల ఏర్పాటు చర్యలు తీసుకుంటాం

◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**చురకలు ప్రతినిధి,జగిత్యాల,నవంబర్ 13 :** జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు, తూకం యంత్రాలు, శుద్ధి యంత్రాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, జిల్లాకు అవసరమైన ఆధునిక శుద్ధి యంత్రాల ఏర్పాటు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్లస్టర్ అధికారులందరూ తాము కేటాయించుకున్న కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజూ సందర్శించి, ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోళ్లు జరగాలని, నిర్వాహకులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని మంత్రి సూచించారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేయాలని, తేమ శాతం లేదా రంగు మారిందని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ధాన్యం రవాణాలో ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు తగు జాగ్రత్తలు వహించాలని, నిబంధనలకు లోబడి రవాణా జరగాలని సూచించారు. సొసైటీ చైర్మన్ల పదవీకాలం ప్రభుత్వం పొడిగించినందున వారు బాధ్యతతో వ్యవహరించి కొనుగోళ్లలో పూర్తి సహకారం అందించాలన్నారు. జిల్లా మంత్రిగా అందరికీ అందుబాటులో ఉంటానని,అధికారులు, మిల్లర్లు, నిర్వాహకులు,రవాణా కాంట్రాక్టర్లు సమన్వయంతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు విజయవంతం చేయాలని మంత్రి పేర్కొన్నారు. 15రోజుల్లో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని, అంతలోపు ఎదురైన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మార్ఫెడ్ అధికారులతో చర్చించి మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్.లత, రాజాగౌడ్, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### పర్యావరణ పరిరక్షణకు

## సినిమా నిర్మించడం అభినందనీయం

◆మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 :** పర్యావరణ పరిరక్షణకు సినిమా నిర్మిచడం అభినందనీయమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కలివి వనం సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం కాపాడాలని కాన్సెప్ట్ తో సినిమా తీయడం అభినదనీయమని, ఇలాంటి కాన్సెప్ట్ సినిమాలకు 50 శాతం రాయితీ ప్రభుత్వం కల్పించాలని, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతిని ఏ విధంగా పరిరక్షింప చేయాలని భావంతోని కలిపి వనం అనే సినిమా తీయడం దర్శకుడు రాజ్ నరేంద్రను అభినందించాలన్నారు. సమాజం అనేది పర్యావరణంతోని ముడిపడి ఉందని, ప్రస్తుతం పెరిగిపోతున్నటువంటి కాలుష్యం రకరకాల కాలుష్యం నివారింపు చేయడానికి ప్రకృతి పర్యావరణం పరిరక్షణ అవసరమని,ఒకప్పుడు అడవులు గాని గుట్టలు గాని ప్రకృతి మనకు పరిణవిస్తుండే మారుతున్న పరిస్థితులు కాలానికి అనుగుణంగా అటవీ సంపదను 2లో

## వైద్య విద్యార్థులు నూతన సాంకేతికతపై పట్టు కల్గి ఉండాలి

◆మెడికల్ కాలేజి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

◆జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 :** వైద్య విద్యార్థులు నూతన సాంకేతికతపై పట్టు కల్గి ఉండాలని, మెడికల్ కాలేజి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఇండక్షన్ ప్రోగ్రామ్,వైట్ కోట్ సెర్మని కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరై మొదటి సంవత్సరంలో ఉత్తమ పలితాలు సాధించి డిస్టెన్షన్ లో పాసైన విద్యార్థులను ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సహకారంతో రూ.40 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదలతో మెడికల్ కాలేజీ పనులు త్వరితగతిన జరుగుతున్నాయన్నారు. మెడికల్ కళాశాలలో సమస్యలు ఉంటే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, సమస్య ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. మెడికల్ విద్యాభ్యాసంలో ఫలితాలతో పాటు క్యారెక్టర్ కూడా ముఖ్యమని,వైద్యుడు సేవా భావం ఉన్నపుడే వైద్య వృత్తిలో రాణిస్తారన్నారు. మెడికల్ అభ్యాసంతో పాటు వైద్య రంగంలో నూతన సాంకేతికత పై కూడా పట్టు ఉండాలని,ఎన్ఎంసి ప్రకారం అన్ని రూల్స్ పాటిస్తూ ఉండడం వల్లనే జగిత్యాల మెడికల్ కళాశాలకు ఆమోదం లభించిందని, యోగా మెడిటేషన్ అదనపు కార్యక్రమాలు మెడికల్ కాలేజీలో చేపట్టడం అభినందనీయమన్నారు. మొదటి సంవత్సరంలో 2లో

## మెగాజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 13 :** జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో నేడు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సహకారంతో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ మొబైల్ ఫోన్ విడి విభాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీలో బ్లూఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారని,పదవ తరగతి అర్హత కల్గిన 18 నుండి 35 ఏళ్ల మధ్య మహిళలు అర్హులని,వీరికి హైద్రాబాద్ లో రూ.18 వేల వేతనంతో ఉద్యోగ అవకాశం కల్పిస్తారని,ఈ అవకాశాన్ని జగిత్యాల నియోజకవర్గ నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు. మరిన్ని వివరాలకు కార్యక్రమ కోఆర్డినేటర్ సదాశివ రెడ్డి 9177879383 నంబర్ ను సంప్రదించాలన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపివో



**చురకలు విలేకరి, బీర్పూర్, నవంబర్ 13 :** బీర్‌పూర్ మండల ఎంపివోగా పాదం మధుసూదన్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన ఎంపిడివో భీమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.బాధ్యతలు స్వీకరించిన ఎంపివో మధుసూధన్ కు మండల పంచాయితీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**బాధ్యతలు స్వీకరించిన సూపరిండెంట్..**

బీర్ పూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయ సూపరిండెంట్‌గా చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన ఎంపిడివో భీమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.బాధ్యతలు స్వీకరించిన సూపరిండెంట్ చంద్రశేఖర్‌కు కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మారం ఏఎంసీ మాజీ చైర్మన్ నారా ప్రభాకర్ మృతి

**-నివాళులర్పించి సంతాపం తెలిపిన మంత్రి అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,నవంబర్ 13** : ధర్మారం మండల కేంద్రా నికి చెందినసీనియర్ నాయకుడు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు నారా ప్రభాకర్ బుధవారం రాత్రి మృతి చెందారు.ఈ విషయం తెలిసిన రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం నారా ప్రభాకర్ పార్థివదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులు నూతన సాంకేతికతపై పట్టు కల్గి ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెడికల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా.సంజయ్ను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సునీల్ సూపరిండెంట్ డా. కృష్ణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అర్చన, ప్రొఫెసర్స్, హెచ్ఓడిలు, మెడికల్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

**మొదటి పేజీ తరువాయి...**శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.మంత్రి వర్యులు శ్రీధర్ బాబు బుధవారం రాత్రి మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫా లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం పరిధిలో నేడు గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు.పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే



తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు.సోమనపల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాళ్ళ కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్నరకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశం పై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అడవి సోమనపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 40 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరపడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని అన్నారు.అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలో 3 కోట్ల 5 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ రాజేశ్వరరావు, మంతిని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ ,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ సజావుగా జరిగేలా చర్యలు

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-జాతీయ రహదారుల పెండింగ్ పరిహారం చెల్లించాలి**
**-సింగరేణి పెండింగ్ భూసేకరణ అంశంపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి), నవంబర్ 13 :** భూ సేకరణ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో సింగరేణి పెండింగ్ భూసేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బుధవారం పేట, రామయ్య పల్లి, ఆదివారం పేట గ్రామాలలో సింగరేణి సంస్థ అవసరమైన భూ సేకరణ సంబంధించి వివరాలు అందించారని, ఎస్.డి.సి, ఎంపిడిఓ, తహసిల్దార్, సింగరేణి సంస్థ అధికారులు సమన్వయంతో పని చేస్తూ సజావుగా భూ సేకరణ జరిగే విధంగా చూడాలని అన్నారు. రామగిరి మండలం లో జాతీయ రహదారికి సంబంధించి పెండింగ్ పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, రామగిరి తహసిల్దార్ సుమన్, ఎంపిడిఓ, ఎంపిఓ, సింగరేణి అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామగిరి మండలంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ నవంబర్ 13 :** రామగిరి మండలంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాలను ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుందని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు 9:30కు కలవచర్ల 10 గంటలకు నవాబ్ పేట 10:30 కు రత్నాపూర్ 11 గంటలకు లద్నాపూర్ 11:30 కు రాజాపూర్ మధ్యాహ్నం 12 గంటలకు ముస్త్యాల గ్రామాల్లో వరి కోనుగోలు కేంద్రాలు ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. రామగిరి తహసిల్దార్ ఎంపీడీవో పోలీస్ శాఖ ఎస్సై ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం తదితరులు హాజరుకావాలని సూచించారు.

## పర్యావరణ పరిరక్షణకు ...

**మొదటి పేజీ తరువాయి...**హరించడం ఒకవైపు ఇంకోవైపు పర్యావరణ ప్రధానంగా గుట్టలు ఉంటేనే వాటిపై చెట్లు ఉంటాయి మట్టి కొ రకు గుట్టలను త్రవ్వి తీయడం ముఖ్యంగా మన జగిత్యాల జిల్లా కేంద్రం తీసుకుంటే జగిత్యాల జిల్లా కేంద్రానికి నలువైపులా ప్రకృతి రమణీయంగా గుట్టలతో నిండి ఉండేదని, అలాంటిది గుట్టలు మట్టి కోసం తవ్వడంతో చెట్లు వృక్షాలు నిర్వీర్యం అవుతున్నా యన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెట్లు గుట్టలు చెరువులు అన్యక్రాంతం కాకుండా కాపాడుతున్న క్షేత్ర స్థాయిలో పరిరక్షణ కావడం లేదని, దర్శకుడు రాజ్ నరేంద్ర ఇలాంటి కాన్సెప్ట్ తీసుకొని పర్యావరణం పై సినిమా రూపకంగా చూపించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఇలాంటి సినిమాలకు 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు.

## సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసా

**మొదటి పేజీ తరువాయి...**అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరిఅశోక్ కుమార్‌ను, వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్‌కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత,బి.రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,కార్యదర్శి గౌరీశెట్టి విశ్వ నాథం,ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, అశోక్ రావు, కోశాధికారి వి. ప్రకాష్ రావు, యాకోబు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# శివ చిత్రం రీ రిలీజ్‌ను విజయవంతం చేయండి

**-చిత్రం వీక్షించాలని ప్రేక్షకులకు మురళికు ఆహ్వానం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (13) :** తెలుగు సినీ వినీలాకాశంలో నాటికి నేటికి సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చిత్రం శివ అని కింగ్ అక్కినేని నాగార్జున నటన అద్వితీయమని ఈ చిత్రంలో నటించిన గోదూర్ మురళి గురువారం అన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్ గ్రామంలో మురళి మాట్లాడుతూ యువ సామ్రాట్ కింగ్ అక్కినేని నాగార్జున నటించి నిర్మించిన భారతీయ తెలుగు భాష చిత్రం శివ సినీ పరిశ్రమలో శివ చిత్రానికి ముందు శివ చిత్రానికి తర్వాత సినిమా రేంజ్ దక్షిణ భారత దేశంలో గర్వంగా చెప్పుకునే విషయం శివ చిత్రమని 1989లో విడుదలైన శివ సినిమా ప్రముఖ దర్శకులు రాంగోపాల్ వర్మ తనదైన శైలిలో ఈ చిత్రానికి కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం వహించి విడుదల చేసి నేటికి 36 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో శివ రీ రిలీజ్ సందర్భంగా హైదరాబాద్‌లోని (ఎయంబి) మహేష్ బాబు థియేటర్లోలో శివ ప్రివ్యూ లో పాల్గొని కెమెరామెన్ ఎస్ గోపాల్ రెడ్డి , కో డైరెక్టర్ శివ నాగేశ్వరరావు, తోటి మిత్రుడు రమేష్ రెడ్డి గారితో ఆర్జీవి అందరిలతో కలిసి సినిమా చూశానని శుక్రవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లలో రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రెక్షకులు విక్షించాలని మురళి సుచించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (13) :** అర్హులందరికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు అందిస్తున్న సంక్షేమ పథకాలు నియెజికవర్గ ప్రజలకు అందేలా చుస్తానని జగిత్యాల జిల్లా కోరుట్ల నియెజికవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని రైతువేదికలో మండలం లోని అయాగ్రామలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు స్థానిక నాయకులు, అదికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరుహులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిచేలా చుస్తానని హామి ఇచ్చారు.కళ్యణలక్ష్మి,షాది ముభారక్ లబ్ధిదారులు 34మందికి రుపాయలు 34,03,944/- వేల చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 11మంది లబ్ధిదారులకు రుపాయలు 278,000/-వేల చెక్కులను అంద చేశారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ సిహెచ్ గణేష్, సహకార సంఘ చైర్మన్ బద్ధం గోఫి,డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ ,మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి, నాయకులు ఎలాల ధశరథ్ రెడ్డి,నేమురి సత్యనారాయణ,జెడి సుమన్, సున్నం సత్యం, అసతి పెద్ద రాజం,ఎలేటి చిన్నరెడ్డి,గోఫిడి లక్పతి రెడ్డి,దోమకొండ చిన్న రాజం,దోంతుల తుక్కరాం, మామిడి సురేష్ రెడ్డి,ఆర్ఐలు రమేష్, రేవంత్ రెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలోని 15వ వార్డు శంకులపల్లిలో మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు లో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాల న్నారు.జగిత్యాల అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయిస్తున్నానని, జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన , డిఈ ఆనంద్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు ఆదువాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్, మెప్మా ఏవో శ్రీనివాస్, ఏఈలు అనిల్, శరన్, టిపిబివో శ్రీకర్, టిఎంసి రజిత,నాయకులు డిష్ జగన్, కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రావు,పంబాల రాము, కూతురు రాజేష్,దుమాల రాజ్ కుమార్, శరత్ రావు,కూతురు శేఖర్, లింగారెడ్డి, కోటేశ్వర రావు, ఏనుగుల రాజు, అభి, శ్రీనివాస్, కుసరి రాజు, గాదె కార్తీక్, కుసరి రవి,ఏనుగుల రవి, సాగర్, రాజు, శేఖర్, మల్లయ్య, పాపయ్య, సంకే మహేష్, రహీం తదితరులు పాల్గొన్నారు.


# వాహనదారులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

**-జగిత్యాల ఎంవిఐ రామరావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 13 :** వాహనదారులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని జగిత్యాల ఎంవిఐ రామరావు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో రవాణాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ట్యాక్సులు కట్టని, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు,నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలను జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎంవిఐ రామారావు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తన వాహనానికి సంబంధించి ట్యాక్స్లు కట్టాలని, అధిక లోడ్తో వాహనాలు నడపవద్దన్నారు. తనిఖీల్లో వాహనాల ట్యాక్స్ కట్టకుండా వాహనాలు పట్టుబడితే జరిమానాలు విధిస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో, ప్రగతిలో కాళోజి స్ఫూర్తి దాయకుడు



**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 13 :** తెలంగాణ ఉద్యమంలో ప్రజాకవి కాళోజి సేవలు మరవలేనివని, కాళోజి సాహిత్యం ముందు తరాలకు ఆదర్శప్రాయమని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కొనియాడారు.గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యం లో ప్రజాకవి కాళోజి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నిర్వహించారు. కవులు, కవయిత్రులు కాళోజి సాహిత్యం పై కవితా గానం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన,లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత,ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్,మద్దెల ప్రభాకర్,సవిత కంకటి,మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజెసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని బర్తిపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి చరణ్ తేజ కి మంజూరైన ఒక లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఇక్కడ బర్థిపుర్ మాజీ సర్పంచ్ సంఘం సాగర్, నాయకులు కంఠం రమేష్,ఎలాల దశరథ్ రెడ్డి,నేమురి సత్యనారాయణ,కిషన్ తదితరులు ఉన్నారు.

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ వాసి మృతదేహం

**-తెలంగాణ గల్ఫ్ కార్మికుల సమితి చొరవతో ఉచిత రవాణా**

**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 13 :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వాల్గొండ తాండాకు చెందిన లాకావత్ రమేష్ (42) గత నెల 8 తేదిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జాలో గుండెపోటుతో మృతి చెందాడు. రమేశ్ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి (టీజీడబ్ల్యూసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య, యూఏఈ అధ్యక్షుడు ఏరుకల రాజుగౌడ్ చొరవతో గురువారం మృతదేహం స్వంత గ్రామానికి చేరింది. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) మంజూరు చేయాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.ఈ సేవ కార్యక్రమంలో భూమయ్య,మహమ్మద్ అలీం,కుమారపు రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**-మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (13) :** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియెజికవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కాయం అవుతుందని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో బస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అదికారం చెప్పటిన నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తుదని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పైన విశ్వాసం ఉందన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవిన్ యాదవ్ గెలుపు కాయం అవుతోందన్నారు.బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎగ్జిట్ పోల్స్ ను సైతం తప్పుపటం ఎమిటని ప్రజా అభిప్రాయం ను గౌరవించాలన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన ర్యాలి

## -ఇబ్రహీంపట్నంలో 165 మందికి వైద్య పరీక్షలు




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస రావు అధ్యక్షతన ఇబ్రహీంపట్నం గ్రామంలో గురువారం బసవతారక ఇండో అమెరికా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీఛార్జ్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో మండలం లోని పరిసర గ్రామాల ప్రజల కోసం ఉచిత క్యాన్సర్ శిబిరమును లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్, లైన్స్ క్లబ్ సభ్యులు బసవతారక వైద్యులు ప్రారంభించారు. ముందుగా విద్యార్థిని లైన్స్ క్లబ్ సభ్యులు క్యాన్సర్ పై అవగాహన కోసం ర్యాలి నిర్వహించారు. బసవతారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్స్ రవి శంకర్,రేణుక, ప్రవళిక,హరీష్ రేడియోలోజిస్ట్.యం ఆర్ లక్ష్మణ్ పిఆర్ ఓ మేనేజర్.యం ఆర్ ఎస్ బిందు పబ్లిక్ హెల్త్ మేనేజర్,డాక్టర్ ప్రేరణ ఉచిత క్యాన్సర్ శిబిరం వచ్చిన చికిత్స చేశారు. క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ మెట్ పల్లి , మల్లాపూర్ ,ఇబ్రహీంపట్నం లలో దాదాపు 1300.పైగా మందికి టెస్ట్ చేయడం జరిగిందని అలాగే ఇబ్రహింపట్నం లో 165 మందికి పరిక్షలు నిర్వహించమని. ఈ శిబిరము చికిత్స చేసుకోవాలంటే ఒకరికి 10వేలకు పైగా ఖర్చు అవుతుందని దీనిని ప్రజల సద్వినియోగ నిమిత్తం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే రోజువారిగా డయాబెటిక్ టెస్ట్ కార్యక్రమం జరుగుతుందని ,లయన్స్ క్లబ్ పేదల సేవా కార్యక్రమాల కోసం ఉన్నదని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిల లయన్స్ క్లబ్ సేవలో ముందుంటుందని ఉచిత కంటి వైద్య శిబిరం గుండె ఉచిత వైద్య శిబిరం అలాగే క్యాన్సర్ ఉచిత శిబిరాలు మరియు వచ్చిన డాక్టర్లకు ఘణంగ సన్మానకార్యక్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ ,జెడ్ సి పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధులు బహిష్కరణ



**చురకలు విలేకరి,ధర్మపురి,నవంబర్ 13 :** నిర్మల్ కోర్టు ఆవరణలో న్యాయవాది అనిల్ కుమార్ కారును పోలీస్ అధికారులు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ న్యాయవాదికి మద్దతుగా నిలవాలని ఫెడరేషన్ ఆఫ్ బార్అసోసియేషన్ తెలంగాణ పిలుపు ధర్మపురి న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాది అనిల్ కుమార్ పైనదౌర్జన్యం చేసినటువంటి ఎస్సై,సిబ్బందిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని,న్యాయవాదుల పైన పోలీసు వారు ఇలాంటి దౌర్జన్యం మరోసారి చేయకుండా చూడాలని నిర్మల్ జిల్లా ఎస్పి జి. జానకి షర్మిలను కురుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు, జనరల్ సెక్రటరీ మామిడాల శ్రీకాంత్ కుమార్, రౌతు రాజేష్, జాజాల రమేష్, గూడ జితేందర్ రెడ్డి, కస్తూరి శరత్ కుమార్, సుంకే రాజు, కలమడుగు కీర్తి పాల్గొన్నారు.

# నిరక్షరాస్యుల్ని..అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 13 :** మహిళా సంఘాలలోని నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని మండల పంచాయతీ అధికారి సుష్మ అన్నారు. గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ఫ్, డి.ఆర్.డి.ఎ రాయికల్ మండల సమాఖ్య కార్యాలయములో వయోజన విద్య అమలుపై మహిళ సంఘ సభ్యులు,గ్రామసంఘవివో, కార్య వర్గసభ్యులు,అధ్యక్షులు,కార్యదర్శిలకు,వి వోఏ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయోజన విద్యతో మహిళ సంఘ సభ్యులందరిని అక్షరాస్యులుగా తయారు చేసి తద్వారా సంఘాల ఆర్థిక లావాదేవిలు స్వయం గా నిర్వహించేలా తయారు చేయాలని పేర్కొన్నార.చదువు విజ్ఞన నేత్రాన్ని సభ్యులకు అందించి మరింత గౌరవప్రదమైన జీవనానికి దోహాదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పోతు నరహరి,మానవాభివృద్ధి విభాగం ఏపీఎం విమోచన,సీసీలు గంగారం,



సుజాత,లావణ్య సీఆర్పీలు అనిత,కౌసర్, వివో లు,వివో ఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు,కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు వేయాలని
# కోరుట్ల ఎమ్మెల్యేకు వినతిపత్రం



**చురకలు ప్రతినిధి, కోరుట్ల నవంబర్ 13 :** కోరుట్ల పట్టణంలోని హాజీపురా ప్రాంత ప్రజలు ఏపీజే అబ్దుల్ కలాం రోడ్‌కి శాశ్వత సీసీ రోడ్డు వేయాలని కోరుతూ గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం రోడ్ హనుమాన్ మందిరం నుండి మస్జిద్-ఏ-అలీ ప్రాంతానికి వెళ్లే ప్రధాన మార్గమని సంవత్సరాలుగా సీసీ రోడ్డు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిపారు వర్షాకాలంలో రహదారి పూర్తిగా బురదమయమై ప్రమాదకరంగా మారుతోందని అత్యవసర సేవలకు అంబులెన్స్ కూడా చేరలేని పరిస్థితి నెలకొంటోందని పేర్కొన్నారు పలుమార్లు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ పరిష్కారం లభించలేదని తాజాగా యుఐడిఎఫ్ పథకం కింద కోరుట్ల మున్సిపాలిటీకి రూ. 18.70 కోట్ల నిధులు మంజూరవడంతో కొత్త ఆశ కలిగిందని చెప్పారు ఈ నేపథ్యంలో హాజీపురా ఏపీజే అబ్దుల్ కలాం రోడ్‌ను అత్యవసర ప్రాధాన్యతతో సీసీ రోడ్డు రూపంలో నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వాషిక్ రహమాన్ ఎండి మసూద్ ఆలీ ఎండి తహసీర్ మస్జిద్ సదర్ యూసుఫ్ అశ్రఫ్ నవీద్ బాబా ఇలియాజ్ మౌలానాఉస్మాన్ హాజీపురా ప్రాంత ప్రజలతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం




## -టీ బిసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 13 :** బిసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్పించాలనే డిమాండ్ తో బిసీ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉదృతం చేస్తామని టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం బిసీ సంఘాలు జేఏ సీ జిల్లా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్ చౌ రాస్తాలో అంబేద్కర్ విగ్రహంకు బీసీ బిల్లు అమలు చేయాలనే డిమాండ్‌తో కూడిన వినతిపత్రంను హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు సమర్పించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడు తూ మేమెంతో మాకంత రిజర్వేషన్‌లు ఇవ్వాల్సిందేనని, దేశ సంపదను సృష్టించే బిసీ లకు రాజకీయ రిజర్వేషన్‌లు లేని కారణం గా అన్ని రంగాల్లో వెనుక బడి పోతున్నామన్నారు. ఈ కార్యక్రమం లోబిసీ జేఏ సి నాయకులు చింతల గంగాధర్, గంగం జలజ, కస్తూరి శ్రీమంజరి, లక్ష్మి,పెండెం గంగాధర్, గంగిపల్లి వేణు మాధవ్,గుగ్గిళ్ల సత్యనారాయణ,గాజుల శ్రీనివాస్, గాజుల నాగరాజు, అనుమల్ల సమ్రాట్,చేని తిరుపతి,రాపర్తి రవి, ఓరుగంటి భార్గవ్ రామ్,బింగి రాజేశం, బోగోజీ ముకేశ్ ఖన్నా,తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక దాడులను
# తీవ్రంగా ఖండించిన ట్రస్మా కోరుట్ల



**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 13 :** వరంగల్‌లో చోటుచేసుకున్న ఒక దురదృష్టకర ఘటనపై ట్రస్మా కోరుట్ల తరఫున తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. కొంతమంది విద్యార్థి సంఘ సభ్యులు ఒక పాఠశాల యాజమాన్యంపై శారీరక దాడికి పాల్పడిన ఘటనను ట్రస్మా కోరుట్ల అధ్యక్షుడు ఎం.ఏ. బారీ, కార్యదర్శి వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. పాఠశాలలు విద్య, శాంతి, క్రమశిక్షణకు నిలయాలు అని వారు పేర్కొన్నారు. ఇలాంటి దాడులు విద్యా వాతావరణాన్ని భంగపరుస్తాయని, ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. విద్యార్థి నాయకులు పరస్పర అవగాహనతో, సత్సంబంధాలను కొనసాగించాలని సూచించారు. బాధిత పాఠశాల యాజమాన్యానికి ట్రస్మా కోరుట్ల పూర్తిస్థాయి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రస్మా కోరుట్లకు చెందిన పాఠశాల నిర్వాహకులు, ప్రతినిధులు కోరుట్ల పట్టణంలోని కేరళ స్కూల్‌లో సమావేశమై ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఎం.ఏ. బారీ, వెంకటేశ్, దీపక్, మహాదేవ్, సత్యనారాయణ, బాలాజీ, రమేశ్, సిద్ధార్థ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జగిత్యాల
# జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ సెలక్షన్స్

**చురకలు విలేకరి,జగిత్యాల, నవంబర్ 13 :** జగిత్యాల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేది శనివారం ఉదయం 10 గంటల నుండి జిల్లా క్లబ్ లో టేబుల్ టెన్నిస్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోడేటి శ్రీకాంత్ తెలిపారు. ఈ సెలక్షన్స్ లో అండర్ 11,అండర్ 13 ,అండర్ 15,అండర్ 17 ,అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ మరియు మేన్ అండ్ ఉమెన్ విభాగాలలో టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెలక్షన్స్ లో ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను నిరూపించుకోవాల్సిందిగా కోరారు. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులను ఈ నెల 28,29, 30 తేదీలలో హైదరాబాదులో మొయినాబాద్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు పూర్తి వివరాలకై ఈ నెంబర్ 7674949259లో సంప్రదించగలరని కోరారు.

# నాణ్యమైన బొగ్గు సరఫరా మన కర్తవ్యం : జి.ఎంలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 13 :** వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం మన కర్తవ్యంగా భావించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నవంబర్ 13 నుండి 19వ తేది వరకు నిర్వహిస్తున్నా బొగ్గు నాణ్యత వారోత్సవాలను గురువారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి నాణ్యత పథకాన్ని ఆవిష్కరించారు.




తదుపరి సింగరేణి సంస్థ ఉద్యోగులందరికీ అవగాహణ కల్పించడం కోసం ముద్రించిన గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు.తదుపరి ఉద్యోగులందరం కలిసికట్టుగా బొగ్గు నాణ్యత పెంపుదలకు కృషి చేస్తామని, తద్వారా సంస్థ, తెలంగాణ రాష్ట్ర, దేశపురోభి వృద్ధికి ఇతోధికంగా పాటుపడతామని అందుకు కంకణ బద్ధులమవుతామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవలసిన అవసరం ఇంతో ఉందని, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తన వంతు కృషి చేయవలసిన అవసరం ఉందని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం మన కర్తవ్యంగా భావించాలని అన్నారు.అప్పుడే వినియోగదారులకు సంపూర్ణ విశ్వాసాన్ని కలిగించటం సాధ్యమవుతుందని తెలియజేశారు. నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు,విభాగాలలో సంబంధిత విభాగతిపతులు నాణ్యత వారోత్సవాలను ప్రారంభించి ఉద్యోగులందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామ చంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య,ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ,నాణ్యత విభాగతిపతి బి.వి.సత్యనారాయణ వివిధ విభాగాల అధిపతులు, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రిజర్వేషన్లపై స్పందించకుంటే ఉద్యమం ఉధృతం

**బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 13 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలనే ముఖ్య డిమాండ్‌తో గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బీసీ జేఏసీ నాయకులు ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ ధర్మ పోరాట దీక్ష శిబిరాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ రిజర్వేషన్ల సాధనకు పోరాటం కోసం గ్రామ స్థాయి వరకు అన్ని కమిటీలు వేసి ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ ఉద్యమం తెలంగాణ పోరాటం, స్వాతంత్ర్య పోరాటం తరహాలో



ఉంటుందన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక నాయకుడు తయారయ్యే విధంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. దీక్షలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా మహిళా కన్వీనర్ సిరవేన స్వప్న, జిల్లా కన్వీనర్ సలేంద్ర కొమరయ్య యాదవ్, మీడియా ఇంచార్జీ అబ్దుల్ మాలిక్, నాయకులు శిలారపు పర్వతాలు యాదవ్, ఆకుల వివేక్ పటేల్, రాజేందర్, నవీన్ యాదవ్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ వినియోగదారులు ఈకెవైసి నమోదు చేయాలి

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 13 :** ప్రధానమంత్రి ఉజ్వల యోజన వినియోగదారులతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల ఐవోసీ, బిపి, హెచ్పి వంటగ్యాస్ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధార్, ఈకేవైసి చేసుకోవాలని తెలంగాణ వంట గ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పి.వి.మదన్ మోహన్ రావు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వినియోగదారులు మొబైల్ ఆప్ ద్వారా ఈకెవైసి చేసుకోవచ్చని, ఆధార్ ముఖ గుర్తింపు అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకోవడానికి ప్రత్యేకంగా ఇచ్చిన



క్యూఆర్ కోడ్ పొందుపరిచారని దానిని స్కాన్ చేసుకోవచ్చని తెలిపారు. సంబంధిత ఏజన్సీలో, ఎల్పీజీ డెలివరీ బాయ్ ద్వారా ఈకెవైసి నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఇక ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులు ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలని, గతంలో బయోమెట్రిక్ ఆధార్ ద్వారా ఈకెవైసి పూర్తిచేసిన వారితో సహా 14.2 కిలోల సిలిండర్ల 8 మరియు 9వ రీఫిల్ పైన రూ.300 అలాగే 5kg గ్యాస్ సిలిండరుకు 21వ రీఫిల్ పైన గ్యాస్ రాయితీలు పొందే వారికి ఈ నియమం వర్తిస్తుందని తెలిపారు.మార్చి 31లోపు ఈకెవైసి నమోదు చేయకపోతే సబ్సిడీ శాశ్వతంగా రద్దవుతుందని ఆయన స్పష్టం చేసారు. ఈకేవైసి విషయంలో ఎల్పీజీ డీలర్, డెలివరి సిబ్బంది.. కస్టమర్లను సంప్రదిస్తారని మదన్ మోహన్ పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం ఆయిల్ ఇండస్ట్రీ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 18002333555 సంప్రదచాలని మదన్ మోహన్ సూచించారు. సురక్ష రబ్బరు ట్యూబులు ఉపయోగించాలని, ట్యూబు కాలపరిమితి ఐదు సంవత్సరాలు ఉంటుందన్నారు. ఐ ఎస్ ఐ, నాణ్యత లేని రబ్బరు ట్యూబులు వాడితే ప్రమాద బీమా వర్తించే అవకాశాలు లేవని పి.వి.మదన్ మోహన్ వివరించారు.

# కాంగ్రెస్ నాయకుల్ని పరామర్శించిన నాయకులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 13 :** రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఖండే పోష ం ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



పరామర్శించారు. పోశంకు ఇటీవలే కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకుని రావడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పోషంను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల శాఖ అధ్యక్షుడు రోడ్డ బాపన్న బీసీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు బండారి సదానందం నాయకులు వెల్లి రామ్మూర్తి మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య బాబురావు తదితరులు ఉన్నారు.

# భర్తకు బ్రెయిన్ ట్యూమర్,భార్యకు క్యాన్సర్

**-మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్‌రావు కుమారుడు అఖిల్ రావుతో కలిసి రూ.25వేల ఆర్థిక సహాయం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 13 :** అన్యోన్యమైన వారి జీవితంలో విధి వెక్కిరించింది.. భర్తకు బ్రెయిన్ ట్యూమర్, భార్యకు క్యాన్సర్ రావడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నింపాయి. తల్లిదండ్రులకు ప్రాణాంతకర వ్యాధి సోకిందని కూడ తెలియని చిన్నారులు. వారి దయనీయ పరిస్థితిని చూసి దాతలు విరాళంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు..గురువారం మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, అతని కుమారుడు చీటి అఖిల్ రావు తో కలిసి రూ.25000 ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలనూరి శంకర్,మొగుళ్ళ గోపాల్ యాదవ్ నిమ్మల బాబు ముదిరాజ్,రేండ్ల రవి,వెంకటేష్, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# 16న తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీకి ఎన్నికలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 13 :** పెద్దపెల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి,జిల్లా ఎన్నికల అధికారి చిలుక శ్రీనివాస్ గురువారం చేసిన ప్రకటనలో తెలిపారు.తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపెల్లి జిల్లాలో సభ్యత్వం తీసుకున్న కేంద్ర, రాష్ట్ర, పబ్లిక్ సెక్టార్ సంస్థల పద్మశాలి ఉద్యోగులు ఈనెల 16 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లాలోని రామగిరి మండల కేంద్రం (మంథని-పెద్దపల్లి-గోదావరిఖని కూడలి) సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ ఆవరణలో జరిగే జిల్లా కమిటీ ఎన్నికలకు సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు 23 మంది కార్యవర్గ కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# బీసీ జేఏసీ ధర్మపోరాట దీక్ష

**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్ 13 :** బీసీ జేఏసీ నాయకులు దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షలు స్థానిక కలెక్టరేట్ రోడ్‌లో



నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆది మల్లేశం హాజరై మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ ధర్మదీక్ష పోరాట దీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.. బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ చేర్చాలని మన డిమాండ్లతో రిజర్వేషన్లు ఎవరి ఇచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు మేమెంతో మాకంత వాటాలు కావాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈనెల 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్ 18న ఎంపీలతో ములక్కాత్ 23వ తేదీన అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని డిసెంబర్ మొదటి వారంలో ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ దీక్షకు తెలంగాణ జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కూడా మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు జిఎస్ ఆనంద్ దేవరకొండ సంతోషి లక్ష్మి,మంతెన కిరణ్ , వాయిల రాజ్ కుమార్,గుమ్మడి శ్రీనివాస్,ఆశిష్ గౌడ్,బియ్యని తిరుపతి , రవీంద్ర చారి ,రామ్మూర్తి,నితిన్‌తో పాటు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ పరంగా రిజర్వేషన్లు వద్దు....చట్టపరంగా రిజర్వేషన్లే ముద్దు...

**-బిజెపి పార్టీ తలుచుకుంటే ఒక్క రోజుల్లోనే 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం**

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 13 :** స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు వద్దని చట్టపరంగానే రిజర్వేషన్లు ముద్దని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు. తేదీ 13బి 11బి 2025 గురువారం రోజున బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అందుకు అనుగుణంగా పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి తీర్మానం చేసి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీల ధర్మ పోరాట దీక్షను బీసీ జెఏసి ఆధ్వర్యం లో చేపట్టారు,బీసీల ధర్మ పోరాట దీక్ష కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధితో పనిచేస్తుందని దానికి అనుగుణంగా బీసీ కులగణన చేసిందని అదేవిధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీ బిల్లును రాష్ట్రపతికి అటు గవర్నర్ కు పంపిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ పట్టు వీడని విక్రమార్కుల్లా చిత్తశుద్ధితో ఉడుంపట్టు పట్టి ఇంతవరకు తీవ్రంగా శ్రమించిందని అయితే ఈ రెండు మూడు రోజులగా కాంగ్రెస్ పార్టీ నాయకుల స్వరంలో కొంత తేడా కనబడుతుందని అలా చేస్తే బదనామై తారని కాంగ్రెస్ తన పట్టు వదలకుండా మాట సడలకుండా సాధించేవరకు పట్టుదలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీని పర్ష హన్మాండ్లు కోరారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందని అది తలుచుకుంటే 42% రిజర్వేషన్లు ఒక్కరోజులోనే సహకారం అవుతాయని పర్ష హన్మాండ్లు అన్నారు,గతంలో తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ బిల్లును కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ప్రవేశపెడితే బిజెపి పార్టీ మద్దతు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు గుర్తు చేస్తూ ఇప్పుడు బీజేపీ బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే కాంగ్రెస్ మరియు ఇండియా సంబంధించిన పార్టీలు ఈ బీసీ బిల్లుకు మద్దతిస్తాయని ఆ విధంగా రిజర్వేషన్లు సాధించుకోవచ్చని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు అన్నారు,గత రెండు సంవత్సరాలుగా 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో అనేక పరిణామాలు జరిగాయని బీసీ ఉద్యమం ఉధృతమైందని మొన్నటి బీసీ తెలంగాణ బంద్ అధికార ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడగట్టి విజయవంతం చేసినామని ఇక న్యాయపోరాటం తో పాటు వీధి పోరాటాలు కూడా చేస్తామని పర్ష హన్మాండ్లు పేర్కొన్నారు,వచ్చే పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు, రాజకీయ పార్టీలు స్పందించకపోతే పార్లమెంటును ముట్టడిస్తామని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు హెచ్చరించారు,42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఎంతకైనా తెగిస్తామని ప్రాణత్యాగం చేసైనా 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు అన్నారు, ఈ బీసీల ధర్మ పోరాట దీక్షలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ముదిరాజ్, మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రతినిధి బండారి బాల్ రెడ్డి,కుమ్మరి శాలివాన సంఘం జిల్లా అధ్యక్షుడు రాధారపు శంకర్, గౌడ సంఘం జిల్లా ప్రతినిధి కందుకూరి రామాగౌడ్ ,యాదవ సంఘం జిల్లా ప్రతినిధి రాములు యాదవ్, రజక సంఘం జిల్లా ప్రతినిధి కంచర్ల రాజు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రతినిధి ఇల్లంతకుంట తిరుపతి,నాయకులు పంబాల దేవరాజు,ఏలూరి చంద్రకాంత్, సరుగు నరేష్ ముదిరాజ్,మల్లయ్య పటేల్,అనిల్ గౌడ్,బోయిన శ్రీనివాస్, తోట్ల మల్లేశం యాదవ్, సామల తిరుపతి,కొండ విజయకుమార్, దుబాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రంలో శుభకార్యాల సందడి

**-పల్లె వాతావరణాన్ని తలపించిన వివాహ వేడుక**

**-హాజరైన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి విద్యాసాగర్ రావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**చురకలు విలేఖరి,వేములవాడ, నవంబర్, 13 :** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలో గురువారం శుభకార్యాల సందడి నెలకొంది.పట్టణంలో కళ్యాణమంట పాలన్నీ శుభకార్యాలతో శోభిల్లాయి. వేములవాడ పట్టణమంతా పండుగ వాతావరణంలో వెల్లి విరిసింది. మున్సిపాలిటీ పరిధిలోని భీమేశ్వర గార్డెన్స్ వద్ద పల్లె వాతావరణాన్ని తలపించే విధంగా అరటి చెట్లు కొబ్బరి ఆకులతో ఏర్పాటుచేసిన హరిత వనం లాంటి వేదికలో నిర్వహించిన వివాహ వేడుక అందర్నీ ఆకట్టుకుంది.బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ తనయుడు ప్రతాప త్రిపురాంత్ శ్రీ హర్షిని ల వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.వివాహ వేడుకకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,మాజీ మంత్రి వర్యులు మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యా సాగర్ రావు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు లతోపాటు రాజన్న జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, చిన్నమనేని వికాస్ రావు, చలిమెడ లక్ష్మీనరసింహారావు, ఏనుగు మనోహర్ రెడ్డి టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా లతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆయా శాఖల అధికారులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, భాజపా నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# వివాహ మహెూత్సవానికి హాజరైన హుజురాబాద్ పాత్రికేయులు



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 13 :** కరీంనగర్ నగరం రేకుర్తిలోని శుభం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ లలిత దంపతుల కుమార్తె రమణి వివాహం సాయికృష్ణ రెడ్డితో అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పాత్రికేయులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో వివాహ మహెూత్సవానికి కరీంనగర్ తరలివెళ్లారు. పాత్రికేయులు ఈ వివాహమహెూత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కోరెం సుధాకర్ రెడ్డి, తిరునగరి ఆంజనేయ స్వామి, అల్లి నరేందర్, మాక్సుద్, గోలి నర్సింహా రెడ్డి, నిమ్మటూరి సాయికృష్ణ, స్వామి, సత్యరాజ్, శ్రీధర్, భరణి, సతీష్, సాయి, సునీల్, రాజు, సాగర్, దేవేందర్, శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధికారులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 13 :** కమాన్ పూర్ మండలానికి నూతనంగా వచ్చిన అధికారులను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా చేశారు.నూతనంగా వచ్చిన ఎంపీడీవో సాదినేని ప్రియాంక ఎంపీ ఓ సౌమ్యతో పాటు జిల్లా పంచాయతీ అధికారి వీరబుచేయలను మర్యాదపూర్వకంగా కలిసి వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సయ్యద్ అన్వర్ పేర్కొన్నారు.ఆయన వెంట మల్యాల తిరుపతి,ఇనగంటి రామారావు, గడప కృష్ణమూర్తి,అంబిరి శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ రఫీక్, ఇక్బాల్ చాట్ల గట్టయ్య, బోనాల సత్యం మల్యాల మహేష్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ నిర్మించాలని మంత్రికి వినతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 13 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ తో పాటు సిసి రోడ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల్ల శ్రీధర్ బాబుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల బస్టాండ్ శిథిలావస్థలో ఉందని దీని స్థానంలో నూతనంగా మరొక బస్టాండ్ ఏర్పాటుకు నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల నుండి పాత ఎంఆర్ఓ ఆఫీస్ వరకు గ్రామంలో చాలావరకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటిగాను సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేసి పూర్తి చేయించాలని ఆ వినతి పత్రంలో కోరారు. దీనికిగాను మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు.

## క్రాస్ రోడ్డు వద్ద వెలగని హైమాస్ లైట్లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 13 :** కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద హైమాస్ లైట్లు పూర్తిస్థాయిలో వెలగక ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఈ క్రాస్ రోడ్ వద్ద నాలుగు హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు. చాలా రోజులుగా నాలుగు లైట్లలో రెండు లైట్లు వెలగకపోవడంతో దీన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ప్రధాన రోడ్డు వైపు లైట్లు లేవకపోవడంతో అందాకారంగా మారడంతో ప్రమాదాలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రయాణికుల మరియు ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకొని వెంటనే హైమాస్ లైట్లకు మరమ్మతులు చేయించాలని లేనియెడల కొత్తవి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు. దీనిపై అధికారులు దృష్టి వెంటనే కేంద్రీకరించాలని సూచించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

**-ఏఎస్ఐ వెంకట్ రెడ్డి**

చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 13 : వీణవంక మండలం కోర్కల్ గ్రామంలోనీ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వీణవంక ఏఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ట్రాక్టరను స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

# న్యాయవాది అనిల్‌పై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

**చురకలు ప్రతినిధి, కోరుట్ల నవంబర్ 13 :** నిర్మల్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాది పుట్ట అనిల్‌కుమార్‌పై పోలీస్ దాడిని తీవ్రంగా ఖండిస్తూ కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులను బహిష్క రించారు. ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులపై జరిగే దాడులు న్యాయవ్యవస్థపైనే దాడులు అని భావిస్తున్నాం న్యాయ పరిరక్షణ న్యాయవాదుల భద్రత కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమల్లోకి తేవాలి అని డిమాండ్



చేశారు. భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు జరిగితే న్యాయవాదుల సమాజం ఏకమై తీవ్రంగా పోరాడుతుందని హెచ్చరిం చారు అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచే వరకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకోసం ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు కార్యక్రమం సందర్భంగా ఇటీవల ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాల మౌన నివాళులు అర్పించగా గాయపడిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్ జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజశేఖర్ స్పోర్ట్స్ సెక్రటరీలు ఫసియుద్దీన్ సుతారి నవీన్‌కుమార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కడకుంట్ల సదాశివరాజు గోనే సదానంద్ నేత చాప వందన జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాసభక్తుల రాజశేఖర్, ఊరడి నరేందర్ లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్ సీనియర్ న్యాయ వాదులు చాప కిషోర్ కొలుగూరి శ్రీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాల ప్రచార జాతర విజయవంతం చేయండి

**-సిపిఐ నేతల పిలుపు**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల నవంబర్ 13 :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) స్థాపనకు వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలను నిర్వహించ నుంది ఈ నేపథ్యంలో నవంబర్ 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు అదిలాబాద్ జిల్లా జోడి ఘాట్ నుండి భద్రాచలం వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి ప్రచార జాతరను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు పిలుపునిచ్చారు గురువారం జగిత్యాల జిల్లాలోని శ్రీ ప్రభాకర్ భవనంలో సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా నేతలు శతజయంతి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు నేతలు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని సమసమాజ నిర్మాణం కోసం వర్గదోపిడీ పెట్టుబడి విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిందని తెలిపారు బ్యాంకుల జాతీయీకరణ భూసంస్కరణలు వెట్టి విముక్తి కార్మిక కర్షక హక్కుల సాధన కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని గుర్తుచేశారు ఈ నెల 16న జగిత్యాల జిల్లాలో సిపిఐ ప్రచార జాతా ప్రవేశించనుందని కోరుట్ల మెట్‌పల్లి కథలాపురం మండలాల్లో విస్తృత



ప్రచారం చేపడుతుందని తెలిపారు. ఈ జాతాకు సిపిఐ జాతీయ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి తకలపెల్లి శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొననున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు మునుగోరి హనుమంతు ఎండి ముక్రం అక్రమ్ పాషా సమీర్ ఎర్రదండి భూమయ్య,అన్నం రాధాకిరణ్ అతిక్ రాజం తిప్పర్తి రమేష్ ఎండి హలీం వెన్న మహేష్ బెక్కం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పోలీసుల తనిఖీ

**-తనిఖీల్లో పాల్గొన్న పోలీసు జాగిలం - లియో**

**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ నవంబర్ 13 :** కరీంనగర్ కమీషనరేట్ ప్రజల రక్షణ, శాంతిభద్రతలు, మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగం గా కరీంనగర్ పోలీసులు భద్రతా చర్య లను మరింత కట్టుదిట్టం చేశామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు. నగరంలోని రద్దీ ప్రాంతాలలో పోలీసు లు గురువారం రాత్రి విస్తృతస్థాయిలో,పోలీసు జగిలాల



తో తనిఖీలు చేశారు, ప్రధాన కూడళ్ళ లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామ న్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాలను అరికట్టడానికి,అనుమా నాస్ప ద వ్యక్తులు లేదా వస్తువుల కదలికలను గుర్తించడానికి ఈ తనిఖీలు ఉపయోగ పడతాయని సీపీ తెలిపారు. ఈ భద్రతా చర్యలకు వాహన దారులు, ప్రజలు సహకరించాలని కరీంనగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 8712670744 కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనరేట్ కి చెందిన పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# హుజురాబాద్ క్రీడాకారులకు ప్రశంసల వెల్లువ



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 13 :** ఇటీవల హుజురాబాద్ అండర్ 16 హాకీ జట్టు కరీంనగర్ లో నిర్వహించిన టోర్నమెంట్ లో కరీంనగర్ జట్టుపై గెలుపొందింది. హుజురాబాద్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. కాగా ఈ సందర్భంగా క్రీడాకారులను హాకీ క్లబ్ ప్రతినిధులు తోట రాజేంద్రప్రసాద్, కొలిపాక శ్రీనివాస్, తొగరు సదానందం, పీఈటీలు శ్యామ్, రవి కుమార్, రమేష్ తదితరులు అభినందించారు.

# ట్రాన్స్ఫార్మర్లోని కాపర్ వైర్ గుర్తుతెలియని వ్యక్తులు చోరీ



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 13 :** వీణవంక మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామంలోని ఆమ్లెట్ విలేజ్ ఐలాబాద్ గ్రామ శివారులో గల స్వర్ణలత గార్డెన్స్ వెనుక భాగంలో గల బొద్దు రవీందర్ వ్యవసాయ భూమిలో గల 25 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ ను విప్పి అందులోని గల కాపర్ వైర్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ గురైనట్లు చల్లూరు ఏఈ కాశ్రమళ్ళ శ్రీనివాస్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వీణవంక ఏఎస్సైవెంకట్ రెడ్డి తెలిపారు.

# మల్లికార్జున స్వామి జాతర టెండర్లకు ఆహ్వానం

**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 13 :** మల్లికార్జున స్వామి జాతరకు సంబంధించిన టెండర్లను రేపు ఉదయం 11 గంటలకు దేవాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఈ నెల 26 తేదీ నుండి వచ్చే నెల డిసెంబర్ 18 వరకు జరుగనున్నదని తెలిపారు. ఏడు వారాల పాటు జరిగే శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో కొబ్బరికాయలు బెల్లం,దుకాణ స్థలాలు, ప్యాలాలు పుట్నాలు,కొబ్బరి ముక్కలు, వాహనాల పార్కింగ్ మొదలైన వాటికి టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించే టెండర్‌లో పాల్గొనాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, నవంబర్ 13 :** మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 27 మంది లబ్ధిదారులకు రూ. 5లక్షల 85వేల విలువ గల చెక్కులను అందించారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.3లక్షల 78 వేల విలువ గల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, నవంబర్ 13 :** మెట్ పల్లి పట్టణంలోని శ్రీవిజయ సాయి హైస్కూల్కు చెందిన సంపంగి మణిచంద్ర అనే విద్యార్థి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పరుగుపందెం పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ తెలిపారు. గురువారం సంపంగి మణిచంద్రను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పుల్ల కపిల్, పిఈటి భవాని, విజయ్, మధు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ దే విజయం

**-నా ప్రజాజీవితంలో నియోజకవర్గాన్ని వీడి ఉండడం ఇదే మొదటిసారి**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 13 :** ఇటీవలే జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధిస్తారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని సోమాజిగూడ డివిజన్ బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుతో కలసి చేపట్టినట్లు ఎస్సీ,ఎస్టీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కారణంగా తాను తన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యక్షంగా అందుబాటులో ఉండలేదన్నారు. తన ప్రజా జీవితంలో,తన నియోజకవర్గాన్ని 12 రోజుల పాటు వదిలి ఉండడం ఇదే మొదటిసారి అని, తన మనసంతా నా ప్రజల దగ్గరే ఉందనీ తన మనసులో మాటను ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికలు పూర్తికాగానే తన నియోజక వర్గ ప్రజలను కలవడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ధర్మపురి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందే బీఆర్ఎస్ పార్టీ చేతులు ఎత్తేసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురబోతోందన్నారు. గత పది ఏళ్ల దొరల పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు,నష్టాలు అనుభవించారు. మార్పు కోరుకున్న ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ చూడాలని ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీని విశ్వసించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా 2034 వరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని,స్థానిక దైవం శ్రీ లక్ష్మి నరసింహస్వామి అనుగ్రహం ఉంటుందన్నారు. ఆగత ప్రభుత్వంలో చేసిన భారీ అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కఠినంగా ఉన్నా, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఏ విధంగానైనా అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. పేదల సంక్షేమం, బహుజనుల అభ్యున్నతే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్ సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ధర్మపురి డిగ్రీ కాలేజీకి శాశ్వత భవనం నిర్మాణం ప్రారంభమవుతుందని తెలిపారు. దళిత, బీసీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం తమ ప్రాధాన్యతలో భాగమని" మంత్రి వెల్లడించారు. ఆయన వెంట ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వాహక అధికారి సంకటాల శ్రీనివాస్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్,నాయకులు చిలుముల లక్ష్మణ్,సింహారాజు ప్రసాద్,అప్పం తిరుపతి,ఓజ్జల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో వందేమాతరం గీతాలాపన

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 13 :** వందేమాతరం గీతం 150 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందేమాతరం గేయాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. వందేమాతరం స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి, దేశభక్తి నీ రగిల్చిందన్నారు . నవంబర్ 26 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి, వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు తూర్పాటి రాజు రాముల కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్,,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, బిజెపి సీనియర్



నాయకులు రాజిరెడ్డి, తిప్పబత్తిని రాజు, యాంసాని శశిధర్, అంకతి వాసు, కొలిపాక శ్రీనివాస్, నల్ల సుమన్, పోతుల సంజీవ్, గంట సంపత్, వోడ్నాల చంద్రిక, మోతె తిరుపతి, అడ్వకేట్ భూమిరెడ్డి, అమరేందర్ రెడ్డి, గూడూరు సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాంపల్లి సుమన్, పుల్లూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి వంట గది దగ్ధం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 13 :** ఇల్లుకు తాళం వేసి ఇంటి యజమానులు ఓ శుభకార్యానికి మరో ఊరుకు వెళ్లగా ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు చెలరేగి వంటగది గురువారం దగ్ధమయింది. ఈ సంఘటనలో వంట గదిలో ఉన్న సామాన్లు ఇతర వస్తువులు ఖాళీ బూడిదయ్యాయి ఈ ఘటనలో ఇంటి యజమాని బద్దిపడిగేరజిత మహేందర్ రెడ్డిలు సుమారు 5 లక్షల వరకు నష్టపోయారని ఏఎంసీ మాజీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్ లు తెలిపారు. వంట గది పక్కనే ఉన్న గూణ పెంకుల ఇల్లుకు ఏలాంటి ప్రమాదం జరగలేదు దీంతో ఆ ఇంటి యజమాని



తో పాటు ఆ ఇంటికి ఆనుకొని ఉన్న ఇంటి యజమానులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. గ్యాస్ సిలిండర్ లీకై ఈ ప్రమాదం జరిగినప్పుడు బద్దిపడిగే మహేందర్ రెడ్డి అతని భార్య రజిత కుటుంబం మరో గ్రామానికి శుభకార్యానికి వెళ్లగా అక్కడ ఎవరు లేరు ఈ విషయం తెలుసుకున్న ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి మోజీ సర్పంచ్ రజిత కదిరి శ్రీనివాస్ గౌడ్ లు వెంటనే గ్రామస్తుల సహకారంతో మంటలను ఆర్పించారు, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి అగ్నిమాపక యంత్రం సిబ్బందితో వచ్చేలోగా గ్రామస్తులు మంటలను ఆర్పి వేశారు. మంటలను ఆర్పి ఉండకపోతే దుమాల గ్రామంలో భారీ గా ప్రమాదం జరిగి ఉండేధని గ్రామస్తులు నర్సింహా రెడ్డి కి , కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్ లకు మంటలను ఆర్పి వేసివ వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# సన్న బియ్యం.. నూకలే అనేకం..



**- నాణ్యతలేని రేషన్ సన్న బియ్యం పంపిణీ**

**- వండేదేలా తినేదేలా**

**- సగానికి పైగా నూకలే**

**చురకలు,విలేకరి, ముస్తాబాద్, నవంబర్ 13 :** నిరుపేద కుటుంబాల కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం లక్ష్యం పక్క దారి పడుతుంది. రేషన్ షాపుల ద్వారా పంపిణీ అవుతున్న సన్న బియ్యం నాణ్యత పై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేలైన,నాణ్యమైన సన్న బియ్యం ప్రజలకు చేరాల్సిన చోట సగానికి పైగా నూకలే ఉన్న బియ్యం సరఫరా అవుతున్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రేషన్ షాపుల ద్వారా సరాపరా చేసిన సన్న బియ్యం లో నూకలు ఎక్కువగా ఉండడంతో అన్నం వండితే ముద్ద మారుతుందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యంలో నూకల శాతం పెరగడంతో నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారు.

**వినియోగదారుల ఫిర్యాదులు**

సన్న బియ్యానికి బదులు నూకలు సరఫరా అవుతున్నాయని, నాణ్యత లేని బియ్యం వల్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వినియోగదారుల ఫిర్యాదులు ఉన్నాయి. దీనికి అధికారుల నిర్లక్ష్యం, మిల్లర్ల అవినీతి,క్వాలిటీ కంట్రోల్ లేకపోవడం వంటివి కారణాలుగా ఆరోపిస్తున్నారు. వండితే ముద్దగా అయ్యే బియ్యం వస్తుందని,ఇది ప్రభుత్వం పథకం యొక్క లక్ష్యాలను దెబ్బతీస్తుందని ప్రజలు వాపోతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం...**

ప్రభుత్వం అందించే సన్న బియ్యం సరఫరాలో నాణ్యతను తనిఖీ చేయడంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వ పథకాలపై ప్రభావం...**

నాణ్యత లేని బియ్యం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. రేషన్ సన్న బియ్యం పంపిణీ అవుతున్న బియ్యంలో 40 నుండి 50% వరకు నూకలు ఉంటున్నాయని,వండితే ముద్దగా మారుతున్నాయని లబ్ధిదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని,నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలని కోరుతున్నారు.

# పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

**-అడిషనల్ డీసీపీ వెంకటరమణ**



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్, నవంబర్ 13 :** కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ గురువారం తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఇన్స్పెక్టర్ కార్యాలయంతో పాటు సర్కిల్ పరిధిలోని పోలీసు స్టేషన్లయిన చిగురుమామిడి, గన్నేరువరం, మరియు ఎల్.ఎం.డి. పోలీసు స్టేషన్లకు చెందిన రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా, అండర్ ట్రయల్ కేసుల రికార్డులు, కమీషనరేట్ కంప్లైంట్ సెల్ ద్వారా అందిన ఫిర్యాదుల రిజిస్టర్, మరియు నెలవారీ క్రైమ్ రిపోర్టు రిజిస్టర్ల నిర్వహణ తీరును అడిషనల్ డీసీపీ సమీక్షించారు. ఈ సందర్భంగా, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. కేసుల పెండింగ్‌కు గల కారణాలపై విచారించిన ఆయన, వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణపై దృష్టి సారించాలని, అన్ని రికార్డులను సక్రమంగా, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అడిషనల్ డీసీపీ వెంకటరమణ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, ఎస్సైలు శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, సాయికృష్ణ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.